## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.30.01.2021.**

## పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకితభావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ చేస్తున్న నలుగురు పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ది.30.01.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

### పదవీ విరమణ పొందిన వారి వివరాలు :

| క్ర.సం. | పేరు | హోదా | విధులు నిర్వహణ |
|---|---|---|---|
| (1) | శ్రీ ఎన్.శ్రీనివాసరెడ్డి | ఐ.డి. మేనేజర్ | సిటీ స్పెషల్ బ్రాంచ్ |
| (2) | శ్రీమతి ఎస్.ప్రశాంత కుమారి | సూపరింటెండ్ | పోలీస్ కమీషనర్ కార్యాలయం |
| (3) | శ్రీ జి.రంగారావు | ఎస్.ఐ. (నెం. 1220) | 2వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ |
| (4) | శ్రీ ఎన్.బేగ్ | ఏ.ఆర్.ఎస్.ఐ. (నెం.859) | సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ |

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన అధికారులను పోలీస్ కమీషనర్ గారు పూలమాలలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను వారిని అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరి ప్రశాంతి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి.లు శ్రీ ఎల్.అంకయ్య, శ్రీ సి.హెచ్.రవికాంత్, ఎ.ఓ. శ్రీ టి.రంగారావు విజయవాడ పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ యమ్.సోమయ్య మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --